# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## నాలుగు స్తంభాల ఆట

కాళ్ళ గజ్జెలును కంకణంబులును
లయతప్పని తాళములయి మ్రోయగ

ఆడిరి కన్నెలు వేడుక తోడుత
చక్కన నాలుగు స్థంభాలాట

నెమిలి పించెములు విప్పారినగతి
గిరగిర తిరిగే పరికిణీలతో
అరటాకులు తూగాడు విధంబున
పమిటెల చెంగులు పంజలజాఱగ

ఆడిరి కన్నెలు వేడుక తోడ

వెనకై ముందై - పెనగొని పడబడి
వ్రాలి యొత్తిగిలి - వంగి యోసరిలి

ఆడిరి కన్నెలు వేడుక తోడ


మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com

ప్రేళ్ళు ప్రేళ్ళతో పిందులాడగా
మోములు మోములతో ముద్దాడగా

ఆడిరి కన్నెలు వేడుక తోడ

పారాణలతో పచ్చని యడుగులు
గతి గమకములను కదిసీకదియక

ఆడిరి కన్నెలు వేడుక తోడ
చక్కన నాలుగు స్థంభాలాట

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుతమయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుతమయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu, gati gamakamulu, mOmu, mOmulu, nAlugu stambhAla aaTa, gira gira, parikiNI, ariTAkulu, pamiTalu, nemali pinchamulu, araTi aaku, kALLa gajjelu, vEDuka